సీసీ రోడ్లకు శంకుస్థాపన

బొల్లారం, నవంబర్ 20: బొల్లారం మున్సిపల్ పరిధిలోని పదో వార్డు బీరప్ప బస్తీలో రూ.50 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కౌన్సిలర్ నరసింహారాజు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రణాళికాబద్ధంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, స్థానికులు రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిరణ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బస్తీవాసులు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియపై ఆరా

బొల్లారం, నవంబర్ 20: బొల్లారం మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మున్సిపల్ ఆర్వో నర్సింహులు బుధవారం పరిశీలించారు. ఎన్యూమరేటర్లు నమోదు చేస్తున్న సర్వే వివరాలపై ఆరా తీశారు. ఇంటింటికీ వచ్చే ఎన్యూమరేటర్లకు సమగ్రంగా వివరాలను అందించాలని ప్రజలను కోరారు. సర్వే ప్రక్రియ 23తో పూర్తవుతుందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జిన్నారం, నవంబర్ 20: మండల కేంద్రం జిన్నారంతోపాటు సోలక్‌పల్లి, శివనగర్ గ్రామాల్లో 33/11 కేవీ సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా గురువారం మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు, గడ్డపోతారం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు బుధవారం ప్రటకనలో తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు, పారిశ్రామికవేత్తలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

గుమ్మడిదలలో...

గుమ్మడిదల, నవంబర్ 20: మండలంలో సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవీందర్ ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని బొంతపల్లి33/1కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, కానుకుంట ఇండస్ట్రియల్ 11కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఐదు గంటల వరకు, అగ్రోబెల్ 11 కేవీ ఫీగర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సాగులో మెలకువలు పాటిస్తే లాభాలు

జహీరాబాద్, నవంబర్ 20: కూరగాయలు, పండ్లు, పూల తోటలతోపాటు వాణిజ్య పంటల సాగులో రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే లాభాలు పొందవచ్చని జహీరాబాద్ మండలంలోని దిడ్గి గ్రామ శివారులోని డీడీఎస్-కేవీకే కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ శైలజ అన్నారు. బుధవారం డీడీఎస్-కేవీకే కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీఆర్ఏ కార్యక్రమంలో భాగంగా న్యాల్‌కల్ మండలంలోని మెటల్‌కుంట గ్రామాన్ని మల్లారెడ్డి వ్యవసాయ యూనివర్సిటీ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో సాగవుతున్న కూరగాయల పంటలతో పాటు వాణిజ్య పంటలైన పసుపు, అల్లం, పండ్లు, పూలతోటలను పరిశీలించారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు. అధునిక వ్యవసాయ పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్-కేవీకే కేంద్రం శాస్త్రవేత్త సాయిప్రియాంక, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్స్ సంఘం కార్యదర్శిగా రజిత

అందోల్, నవంబర్ 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఘం మహిళా కార్యదర్శిగా జోగిపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో సిబ్బంది మంగళవారం కార్యదర్శిగా ఎన్నికైన రజితకు అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, విఠల్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, మల్లేశం, రాజ్‌కుమార్, అనిత, శశికళ, ప్రసన్న, బాల్‌రాజ్, రషీద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు తక్షణసాయం

రామచంద్రాపురం, నవంబర్ 20: ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో నివాసం ఉండే బండప్ప ఓ గొడవలో తీవ్రగాయాల పాలవ్వడంతో కొద్ది రోజులుగా ఈఎస్ఐ దవాఖానలో చికిత్స పొందాడు. బుధవారం తెల్లవారుజామున పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. నిరుపేదలైన వారి పరిస్థితిని తెలుసుకున్న ఏకే ఫౌండేషన్ చైర్మన్ అబ్దుల్ ఖాదీర్ వెంటనే అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. శివకుమార్, బిలాల్ తదితరులు ఉన్నారు.

లగచర్ల రైతులపై కేసులు అప్రజాస్వామికం

అందోల్: వట్‌పల్లి ఠాణాలో లంబాడ హక్కుల పోరాటసమితి నాయకులు

అందోల్, నవంబర్ 20: లగచర్లలో రైతులపై కేసులుపెట్టి అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు దీప్లానాయక్, సుభాశ్ నాయక్ అన్నారు. మంగళవారం చలోలగచర్ల కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అర్ధరాత్రి నుంచే నియోజకవర్గం వ్యాప్తంగా ఎస్టీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకులైన ఎస్టీలపై పోలీసులు, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టిన ప్రభుత్వాలు ఎక్కడా నిలబడిన సందర్భాలు లేవని, కాంగ్రెస్ పతనం సీఎం సొంత నియోజకవర్గం నుంచే మొదలైందన్నారు. ఎవరు ఎన్ని అక్రమ కేసులు పెట్టి నిర్బాంధాలకు గురిచేసినా చివరకు న్యాయమే గెలుస్తుందని, ప్రభుత్వం అరెస్టు చేసిన గిరిజన రైతులందరూ నిర్దోషులుగా బయటకు వసారన్నారు.

గిరిజన విద్యార్థి సంఘం నేతల అరెస్టు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 20: గిరిజన విద్యార్థి సంఘం నాయకులను బుధవారం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్ల ఘటనపై గిరిజనుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్తున్న గిరిజన సంఘం నాయకులను జిల్లా కేంద్రంలో అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ మాట్లాడుతూ లగచర్ల గిరిజనుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్తున్న తమను అడ్డుకోవడం అప్రజాస్వామికం అని పేర్కొన్నారు. కనీసం మాట్లాడే స్వేచ్ఛ ఇవ్వకపోవడం సరికాదన్నారు. గిరిజనులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం గిరిజన రైతులను బలి చేయాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఫార్మా సిటీ పేరుతో గిరిజనులను అనగదొక్కాలనుకోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఏర్పడడానికి కారణం గిరిజనులే అనే విషయం మరిచి వారినే ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే లగచర్ల గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామన్నారు. అరెస్టయిన వారిలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పూల్‌సింగ్ నాయక్, రాజునాయక్, రాణా ప్రతాప్‌రాథోడ్, విజయ్ నాయక్, కల్యాణ్ నాయక్, సురేశ్, ప్రవీణ్, శివాజీ, మాజీ సర్పంచ్ రవీందర్, విగేశ్ సూరి, రవి, విజయ్ ఉన్నారు.

గిరిజన సంఘం నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

ఎంపీని కలిసిన జిన్నారం గ్రామస్తులు

జిన్నారం, నవంబర్ 20: జిన్నారం శివారులోని సర్వే నంబర్ 1002 ప్రభుత్వ భూమిలో వంద ఫీట్ల వెడల్పుతో చేపట్టిన రోడ్డు పనులపై జిన్నారం, పెద్దమ్మగూడెం గ్రామస్తులు ఎంపీ రఘునందన్‌రావును బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ప్రైవేటు వ్యక్తుల కోసం ప్రభుత్వ భూమిలో నుంచి రోడ్డు నిర్మిస్తున్నారని, దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఎంపీకి తెలిపారు. రోడ్డు పనుల గురించి ప్రశ్నిస్తే పోలీసులు బెదిరిస్తున్నారని చెప్పారు. స్పందించిన ఎంపీ ఫోన్‌లో తహసీల్దార్‌కు, ఎస్ఐకి ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వ భూమిలో నుంచి ప్రైవేటు వ్యక్తులకు వంద ఫీట్ల రోడ్డు నిర్మాణం చేపట్టడంపై కలెక్టర్‌కు లేఖ రాసి వెంటనే చర్యలు తీసుకోవలని కోరుతానని తెలిపారు. సివిల్ మ్యాటర్‌లో పోలీసులు జోక్యం చేసుకుంటే తగిన విధంగా స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఎంపీ రఘునందర్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

ఘనంగా మహా పడిపూజ

అమీన్‌పూర్, నవంబర్ 20: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని ఎంపీ రఘునందన్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గ్రీన్ మెడోస్ కాలనీలోని మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహగౌడ్ నివాసంలో 13వ అయప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమానికి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మహా పడిపూజకు వెయ్యి మందికిపైగా స్వాములు హాజరయ్యారు. అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహగౌడ్, ఉమారాణి దంపతులు, కన్నెస్వామి నందారం, సందీప్ గౌడ్ పాల్గొన్నారు.

సమగ్ర సర్వేపై అనుమానాలొద్దు

రాయికోడ్, నవంబర్ 20: సమగ్ర సర్వేపై అనుమానాలకు తావులేదని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోడూర్ గ్రామంలో ఇంటింటి సర్వేను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ఎవరూ తీసివేయరని, ప్రజలు ధైర్యంగా తమ సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. వివరాల సేకరణలో కాస్త అలస్యమైనా, తప్పిదాలకు తావు లేకుండా ఎన్యూమరేటర్లు పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 60 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. కోడూర్ గ్రామంలో సర్వే పూర్తిగా వెనుకబడి ఉన్నదని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న గ్రామస్థాయి అధికారులకు మండల అభివృద్ధి అధికారి ఎంఎం షరీఫ్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి జగదీశ్, ఏఈ దేవయ్య, ఎంపీవో అంజలీదేవి, ప్రిన్సిపాల్ జయలతారెడ్డి ఉన్నారు.

కోడూరులో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 20: జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను ఈ నెల 21, 22, 23 తేదీల్లో నిర్వహించేందుకు స్థానిక సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ సన్నాహక సమావేశం విద్యాశాఖ అధికారులతో డీఈవో వెంకటేశ్వర్లు నిర్వహించారు. బాల వైజ్ఞానిక్ ప్రదర్శని నిర్వహణకు 11 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ కలెక్టర్ క్రాంతితో కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. దాదాపు 850 వరకు ఎగ్జిబిట్స్ ప్రదర్శనకు వస్తాయని, ఇన్‌స్పైర్‌కు సంబంధించి 95 ఎగ్జిబిట్స్ వస్తాయని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశానికి అనుబంధంగా ఏడు ఉప అంశాలకు సంబంధించి ఎగ్జిబిట్లను ప్రదర్శించనున్నారు. ప్రదర్శనను తిలకించేందుకు 10 వేల మంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉన్నదని అంచనా వేశారు. ఈ నెల 21న ఉదయం 7.30 గంటల నుంచి రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందన్నారు. సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, సైన్స్ మాజీ అధికారి విజయ్ కుమార్, నోడల్ అధికారి లింబాజీ, ఎంఈవోలు ఎండీ జాకీర్ హుస్సేన్, విద్యాసాగర్, కో కన్వీనర్ భాస్కర్, పాఠశాల ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే

మునిపల్లి, నవంబర్ 20: మండల కేంద్రమైన మునిపల్లిలోని ఓ ఫంక్షన్ హాలులో బుధవారం మునిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు ప్రకాష్ చెల్లి వివాహానికి అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్, యువత విభాగం మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

ఘన వ్యర్థాల కాల్చివేతపై అధికారుల నజర్

బొల్లారం, నవంబర్ 20: 'పట్టపగలే పరిశ్రమల ఘన వ్యర్థాల కాల్చివేత' శీర్షికన ఈనెల 18న నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఆదేశాలతో ఆర్వో నర్సింహులు సూచన మేరకు వార్డ్ ఆఫీసర్ వినోద్ పారిశ్రామికవాడలో ఘన వ్యర్థాలు కాల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఘన వ్యర్థాల కాల్చివేత ప్రక్రియకు పూనుకుంటున్న సంబంధిత పరిశ్రమలను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. తరుచూ ఘన వ్యర్థాల కాల్చివేతతో విషవాయువులు వాతావరణంలో చేరి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని స్థానికులు అధికారులకు విన్నవించారు. బాధ్యులైన పరిశ్రమలపై కమిషనర్ చర్యలు తీసుకుంటారని తెలిపారు.

వ్యర్థాలు కాల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వార్డ్ ఆఫీసర్ వినోద్

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

సిర్గాపూర్, నవంబర్ 20: మండల పరిధిలోని లబ్ధిదారులకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులను సిర్గాపూర్‌లోని రైతు వేదికలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. అనంతరం సిర్గాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉమాశంకర్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రావుపాటిల్, యాదవరెడ్డి, తేజారావు, మహేశ్వర్ సేట్, జయరాజ్, జమీల్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

సీసీ రోడ్డు పనులకు సహకరించాలి

జహీరాబాద్, నవంబర్ 20: జహీరాబాద్ పట్టణ సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా సీసీ రోడ్డు పనులు చేపట్టనున్నందున ఈ మార్గంలో నెల రోజులపాటు వాహనాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు జహీరాబాద్ ఆర్‌అండ్‌బీ డీడీ శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని ఈద్గా సమీపంలోని ఆర్టీవో చెక్ పోస్టు మార్గంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా ఈ నెల 22వ తేదీ నుంచి డిసెంబర్ 22వ తేదీ వరకు సీసీ రోడ్డు పనులను చేపట్టనున్నామని తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని ఈ మార్గం గుండా వచ్చే వాహనదారులు రామ్‌నగర్ నుంచి మొగుడంపల్లి పంచాయత్‌రాజ్ రోడ్డు నుంచి, బీదర్ నుంచి వచ్చే వాహనదారులు దిడ్గి శివారులోని ఆల్గోన్ చౌరస్తా మీదుగా ఆల్లానా ఫ్యాక్టరీ రోడ్డు మార్గం గుండా రాకపోకలు సాగించాలని సూచించారు. నెల రోజులపాటు ఆయా మార్గాల గుండా రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు సహకరించాలి కోరారు.

జహీరాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జి

శంభునికుంటను సుందరీకరించాలి

అమీన్‌పూర్, నవంబర్ 20: మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలోని శంభునికుంటను సుందరీకరించాలని సీపీఎం సీనియర్ నాయకుడు నర్సింహారెడ్డి పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు శుద్ధిగా లేకపోవడంతో దుర్వాసన వస్తున్నదని, మురికితోపాటు దోమలు ఇతర క్రిమికీటకాలు రావడంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గణపతి ఉత్సవాల సందర్భంగా చెరువులో నిమజ్జనం చేసిన వ్యర్థ పదార్థాలను తొలిగించకపోవడం వల్ల పెద్ద ఎత్తున చెరువు కూడితతో నిండిపోతున్నదని పేర్కొన్నారు. కుంటలోని గుర్రపు డెక్క కారణంగా దోమలు విజృంభిస్తున్నాయని, దుర్వాసన వస్తున్నదని తెలిపారు. ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలు కుంట నిండా నిండిపోయాయని, వాటిని వెంటనే తొలిగించి కుంటను సుందరీకరించాలని కోరారు.

అమీన్‌పూర్ తహసీల్దార్ రాధకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

ఇసుక అక్రమ ఫిల్టర్‌పై దాడి

హత్నూర, నవంబర్ 20: ఇసుక అక్రమ ఫిల్టర్‌పై దాడిచేసి నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. హత్నూర మండలం దౌల్తాబాద్ శివారులో వాహబ్‌అలీ అక్రమంగా మట్టి తవ్వి కృత్రిమ ఇసుక తయారుచేస్తూ విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కృత్రిమ ఇసుక తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్, ట్రాలీని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ఫిల్టర్లు ఏర్పాటుచేసి మట్టి తవ్వకాలు జరిపినా, ఇసుక అక్రమ రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కనుల పండువగా విగ్రహ ప్రతిష్ఠాపన

గుమ్మడిదల, నవంబర్ 20: మండలంలోని నల్లవల్లిలో నూతనంగా నిర్మించిన రేణుకాఎల్లమ్మ మందిరంలో బుధవారం అమ్మవారి విగ్రహాన్ని వేదపండితుల వేదమంత్రోచ్చరణల మధ్య ప్రతిష్ఠించారు. బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు దోమడుగు శంకర్, హన్మంత్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు వాసుదేవరెడ్డి, కరుణాకర్‌గౌడ్, సత్తయ్య పూజల్లో పాల్గొన్నారు. గ్రామస్తులకు అన్నదానం చేశారు.

పూజలు చేస్తున్న నాయకులు ఆదర్శ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు అందజేత

జహీరాబాద్, నవంబర్ 20: జహీరాబాద్ పట్టణ సమీపంలోని రంజోల్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి క్రెడిట్ ఎక్సిస్ గ్రామీణ్ లిమిటెడ్, ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుర్చీలు అందజేశారు. బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల సౌకర్యార్థం 20 బెంచీలను అందజేశారు. కార్యక్రమంలో సీడీపీవో అంజమ్మ, సూపర్‌వైజర్ నీరజ, టీచర్ సంగీత, క్రెడిట్ ఎక్సిస్ గ్రామీణ్ లిమిటెడ్, ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు సత్తిబాబు, సంతోష్ చల్వ పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

కలెక్టరేట్‌ను శుభ్రంగా ఉంచాలి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 20: కలెక్టరేట్‌లోని అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం సమావేశ మందిరంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టరేట్‌లో పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. కలెక్టరేట్‌కు వచ్చిన వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయాలని, కలెక్టరేట్‌లో శుభ్రత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని విధిగా పాటించాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ప్రజలకు తాగునీటి కోసం ఫిల్టర్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్ మెయింటనెన్స్ చార్జీలను ఎప్పటికపుడు చెల్లించాలని అంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల తర్వాత కలెక్టరేట్‌లోకి వచ్చే వాహనాలకు స్టిక్కర్లు, సిబ్బందికి ఐడీ కార్డు ఉంటేనే లోపలికి అనుమతించాలన్నారు. నో పార్కింగ్ జోన్‌లో వాహనాలు పెట్టి వెళ్తే జరిమానా విధించలని ఏవో పరమేశ్‌ను ఆదేశించారు. కలెక్టరేట్ చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని డీఆర్వో పద్మజారాణిని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డీఎస్‌పీ సత్తయ్య గౌడ్ పాల్గొన్నారు.

75 శాతం సర్వే పూర్తి

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 20: జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే సజావుగా కొనసాగుతున్నదని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం పట్టణంలోని 32వ వార్డులో సర్వే పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో సర్వేను విజయవంతం చేయాలన్నారు. సర్వేకు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు. నిర్దేశిత కాల పరిమితిలోనే అన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహాన్, తహసీల్దార్ దేవదాస్ పాల్గొన్నారు.

వైభవంగా రుక్మిణీ పాండురంగస్వామి కల్యాణం

కంది, నవంబర్ 20: మండల కేంద్రమైన కందిలోని రుక్మిణీ పాండురంగ స్వామి కల్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ధర్మకర్తలు సునీల్ దేశ్‌ముఖ్, దీపక్ దేశ్‌ముఖ్‌ల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కార్యక్రమాలు కొనసాగనున్నాయి. వేద పండితుల మంత్రోచ్చరణలు, భాజా భజంత్రీల మధ్య కనుల పండువగా స్వామి అమ్మవార్ల కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. బ్రహోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. గురువారం గరుడసేవ, ఊరేగింపు, శుక్రవారం రథోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి.

ఆలయంలో రుక్మిణీ పాండురంగస్వామి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

చిత్రలేఖనంలో దిగ్వాల్ గురుకుల హవా

బహుమతులతో దిగ్వాల్ గురుకుల ఉపాధ్యాయులు, విద్యార్థులు

కోహీర్, నవంబర్20: మండలంలోని దిగ్వాల్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన 53మంది విద్యార్థులు అంతర్జాతీయ చిత్రలేఖన పోటీలకు ఎంపికయ్యారు. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యార్థులకు రంగోత్సవ్ ముంబయి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభను కనబరిచారు. 20 మందికి బంగారు పతకాలు, 14 మందికి కాంస్య, 10 మందికి రజత పతకాలు, నలుగురికి కన్సొలేషన్ బహుమతులు వచ్చాయి. గ్రీటింగ్ కార